జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం | 10 | జులై | 2026 ◆ పేజీలు : 6



## ఆర్టీసీ కార్మికులను ఆదుకోండి సీఎం సారు

**వాసిరెడ్డి భాస్కర రావు**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** తెలుగు దేశంపార్టీ టిఎన్టియుసి రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి భాస్కరరావు, విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ కార్మికులకు 2017-23 నుంచి ఇప్పటివరకు 20 వేల మంది ఆర్టీసీ కార్మికులు పదవి విరమణ పొందారు వారికి రావలసిన బెనిఫిట్స్ ఇంతవరకు ప్రభుత్వం ఇవ్వకపోవడం అత్యంత దురదృష్టకరమని పదవి విరమణ పొంది వయసు మీద పడినతర్వాత రావాల్సిన డబ్బులు రాక మనోవేదనకు గురవుతున్నారని, సుమారుగా 400 మంది కార్మికులు ఆ బెనిఫిట్స్ ని పొందకుండానే చనిపోయారని అన్నారు, ఉద్యోగ సమయంలో కొంతమంది అధికారుల ఒత్తిడితో ఇబ్బందులు పడుతూ అయినా తట్టుకొని విధులను

మిగతా 2 లో...





# రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

- తెలంగాణ చరిత్రలోనే అతిపెద్ద రైతు ఆశీర్వాద సభకు చింతకాని వేదిక
- 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా అందించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ
- తక్కువ నీటితో అధిక ఆదాయం వచ్చే పంటలపై రైతులు దృష్టి పెట్టాలి
- 150 స్టాల్స్ ఏర్పాటు అంచనాలకు మించి 11 వేల మంది రైతుల హాజరు
- మెగా రైతు మేళాలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**చింతకాని, జూలై-09:ప్రజాజ్యోతి :** రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. చింతకాని మండలం మత్కేపల్లి క్రాస్ రోడ్ లో గురువారం నిర్వహించిన మెగా రైతు మేళాకు రైతులు విశేషంగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ మంత్రివర్గం రైతుల అవసరాలు, వ్యవసాయ రంగ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తోందన్నారు. విత్తనం వేసినప్పటి నుంచి పంట కొనుగోలు వరకు ప్రతి దశలో రైతులకు ప్రభుత్వం అండగా ఉంటోందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నామని తెలిపారు. రైతు సంక్షేమంపై ప్రతిపక్షాలు అనవసర విమర్శలు చేస్తున్నాయని, తమ ప్రభుత్వం మాటలకు పరిమితం కాకుండా చేతల్లో చూపించే ప్రభుత్వమని అన్నారు. దశాబ్దాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మించిన నాగార్జున సాగర్, శ్రీరాం సాగర్, కడెం వంటి సాగునీటి ప్రాజెక్టులు నేటికీ రైతులకు నీరందిస్తున్నాయని, గత ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం కుంగిపోవడం ఆ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని విమర్శించారు. ఖమ్మం జిల్లాలో ప్రతి కుటుంబానికి వ్యవసాయంతో అనుబంధం ఉందని, అందుకే ఇక్కడ రైతు ఆశీర్వాద సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కేవలం 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో

మిగతా 2 లో...

## రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట భద్రత

**1500 మంది పోలీసులతో భారీ బందోబస్తు**

**పోలీసులు విధుల్లో అప్రమత్తంగా ఉండాలి**

**భద్రతా విధులపై దిశా నిర్దేశం చేసిన పోలీస్ కమిషనర్**




**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఖమ్మం జిల్లా, చింతకాని మండలం, జగన్నాధపురంలో ఏర్పాటు చేసిన రైతు ఆశీర్వాద సభకు విచ్చేయనున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించి బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బందితో సమావేశమైన పోలీస్ కమిషనర్ సునీల్ దత్ భద్రతా ఏర్పాట్లు, విధుల నిర్వహణ, సమన్వయంపై సమగ్ర దిశానిర్దేశం చేశారు. బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీసు అధికారులకు, సిబ్బందికి సభ వేదిక సమీపంలో ప్రత్యేక బ్రీఫింగ్ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సభా ప్రాంగణం మొదలు, హెలిప్యాడ్, వాహన పార్కింగ్

మిగతా 2 లో...

## రూ.4.70కోట్లు కొట్టేసిన సైబర్ నేరగాళ్లు

**'హానర్హోమ్స్' కేసులో ఇద్దరి అరెస్టు**

**సత్తుపల్లి కేంద్రంగా మ్యూల్ ఖాతాల దందా**

**వాట్సాప్ డీపీగా సంస్థ ఎండీ ఫొటో పెట్టుకొని ఉద్యోగికి టోకరా**

**బ్యాంకు ఖాతా అప్పగించిన ఇద్దరి ఏజెంట్ల అరెస్టు**



**సత్తుపల్లి జూలై 09 (ప్రజాజ్యోతి)** హానర్ హోమ్స్ కంపెనీ ఎండీ ఫొటోను వాడుకొని ఆ సంస్థ ఉద్యోగిని మోసగించి రూ.4.7 కోట్లు కొట్టేసిన సైబర్ మోసం కేసులో ఇద్దరు వ్యక్తులను హైదరాబాద్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు అరెస్టు చేశారు. బాస్ స్కామ్ గా పిలుస్తున్న ఈ కేసులో సైబర్ నేరగాళ్లకు తన బ్యాంకు ఖాతాను అప్పగించి మోసానికి సహకరించిన

మిగతా 2 లో...

## ఆర్టీసీ కార్మికులను ఆదుకోండి సీఎం సారు

(మొదటి పేజీ తరువాయి...)

విజయవంతంగా నిర్వర్తించి పదవి విరమణ పొందారు కానీ గత పాలకులు ఆర్టీసీ కార్మికుల వేతనాలు ఎంత తక్కువ జీతంతో కార్మికుల శ్రమ దోచుకుని వారికి న్యాయబద్ధంగా రావలసిన పిఆర్సి విరమణ బెనిఫిట్స్ డబ్బులు ఇప్పటి వరకు ఇవ్వపోవడం ఏంటని అతి తక్కువ పెన్షన్ డబ్బులు 2 నుంచి మూడు వేలు మాత్రమే అందిస్తుందని అన్నారు,మాజీ సీఎం కేసీఆర్ కేంద్ర కార్మిక శాఖ, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పదవిని చేసినప్పటికీ ఆర్టీసీ కార్మికులకు శ్రమ తెలిసి కూడా తీరని ద్రోహం చేశాడు,బీఆర్ఎస్ నేత అబద్దాల హరీష్ రావు, టీయంయు గౌరవాధ్యక్షుడుగా ఉండి 2019లో ఆర్టీసీ కార్మికుల సమ్మె చేస్తే కెసిఆర్ ఉద్రేక ప్రసంగాలతో 50మందికి పైగా చనిపోయారని అప్పటికి ఇప్పటికీ ప్రాణ నష్టానికి మీ తప్పిదం వల్లే జరిగిందని. పూర్తి బాధ్యత బిఆర్ఎస్ పార్టీదే అని అన్నారు, ఆర్టీసీ కార్మికులు 30 ఏళ్లుగా శ్రమిస్తున్నప్పటికీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా ఏ ప్రభుత్వం అయినా నాటి నుంచి నేటి వరకు ఆర్టీసీ కార్మికులకు మొండి చేయి చూపుతుందని అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు,గత పాలకులు చేసిన ద్రోహమే మీరు చేయకుండా ఆర్టీసీ కార్మికుల మనోవేదన అర్థం చేసుకొని రావలసిన బెనిఫిట్స్ డబ్బులు త్వరగా అందజేయాలని, సీఎం రేవంత్ రెడ్డి, ఖమ్మం జిల్లా పర్యటనలో కార్మికులకు శుభవార్త తెలపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాలడుగు కృష్ణ ప్రసాద్, బోయిన వెంకన్న, పొదిల శ్రీను, బోడెపుడి రవి, కొండబాల అశోక్,తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట భద్రత

(మొదటి పేజీ తరువాయి...)

ప్రాంతాలు ఇతర కీలక ప్రాంతాల్లో చేపట్టిన భద్రతా ఏర్పాట్లను పోలీస్ అధికారులతో సమీక్షించారు.ముఖ్యమంత్రి పర్యటన భద్రతా ఏర్పాట్లలో భాగంగా సుమారు 1500 మంది పోలీసు అధికారులు, సిబ్బందిని బందోబస్త్ విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేటాయించిన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు.భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి లోపాలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పర్యటనను విజయవంతం చేయాలని,విధుల్లో ఉన్న పోలీసు అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా విధులు నిర్వర్తించాలని సీపీ సూచించారు. పోలీసు అధికారులకు విధి నిర్వహణలో పాటించాల్సిన భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజలతో మర్యాదపూర్వక వ్యవహారం,వీఐపీ భద్రత తదితర అంశాలపై పలు సూచనలు చేశారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం, ఏసీపీ లు సారంగపాణి, తిరుపతి రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వంగూరి ఆశయాల సాధనకు కృషి చేస్తాం

**సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లూరు చంద్రశేఖర్**



**వేంసూరు,జూలై 9 ప్రజా జ్యోతి :** వంగూరి వెంకటేశ్వరరావు(గణేష్) ఆశయాల సాధన కోసం కృషి చేస్తామని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లూరు చంద్రశేఖర్ స్పష్టం చేశారు.గురువారం సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలంలో గల రాయుడుపాలెం గ్రామంలో నివసిస్తూ ఆటో,భవన నిర్మాణ కార్మికునిగా పని చేస్తూ కార్మిక ఐక్యతకు కృషి చేస్తూ జీవితం సాగిస్తున్న కార్మికుడు వంగూరి అనారోగ్యంతో మరణించడం జరిగింది.అట్టి విషయాన్ని తెలుసుకున్న నేత మల్లూరు రాయుడుపాలెం గ్రామం వెళ్ళి వంగూరి బౌతిక కాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మల్లూరు మాట్లాడుతూ సంఘంలో ఐక్యత కోసం పరితపించే వాడని,సీపీఎం ఎదుగుదలకు,కార్మికరాజ్యం సాధన సుసాధ్యం అని నమ్మి వెంకటేశ్వరరావు పని చేశాడని తెలిపారు.ముందుగా కామ్రేడ్లు భౌతిక కాయానికి పుష్పాలు వేసి ఎర్ర జెండా కప్పి దిక్కులు పిక్కటిల్లేలా నినదిస్తూ జోహార్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో: సీపీఎం నేత, ఆటో వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు డంకర శ్రీను,మెకానిక్ ల సంఘం మండల అధ్యక్షులు కావూరి భగత్ సింగ్,సీఐటీయూ నాయకులు సాధు శరత్ బాబు,ఖమ్మంపాటి ఆంజనేయులు,షుకూర్,గ్రామ సర్పంచ్ మేకల ఇందిరమ్మ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి...)

జమ చేసిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమేనన్నారు. ప్రభుత్వానికి అనేక సమస్యలు ఉన్నప్పటికీ ధాన్యం, మొక్క జొన్న తదితర పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేశామని తెలిపారు. వ్యవసాయ ఆధునికీకరణ కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని, ఖమ్మం నుంచి ఆదిలాబాద్ వరకు ప్రతి జిల్లాలో ఆయిల్‌పామ్ సాగును విస్తరిస్తున్నామని తెలిపారు. రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రత్యామ్నాయ పంటలపై శాస్త్రవేత్తలతో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జూలై 10న జరిగే రైతు ఆశీర్వాద సభకు ముఖ్యమంత్రి సహా తెలంగాణ మంత్రివర్గం మొత్తం హాజరవుతుందని అన్నారు. ప్రస్తుతం రైతులకు అందుతున్న ప్రతి నీటి చుక్క కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మించిన సాగునీటి ప్రాజెక్టుల ద్వారానే వస్తోందని తెలిపారు. రైతులను మాయమాటలతో మోసం చేసే పార్టీలకు ప్రజలు అవకాశం ఇవ్వబోరని అన్నారు. రైతు సంక్షేమానికి పునాదులు వేసిన ప్రభుత్వాలను రైతులే కాపాడుకుంటారని, ప్రతిపక్షాలు ప్రచారం చేస్తున్న అబద్ధాలను ప్రజలు నమ్మరని పేర్కొన్నారు. చింతకాని మండలంలో మూడు లక్షల మంది రైతులతో భారీ రైతు ఆశీర్వాద సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక మార్పులను రైతులకు అందించాలనే లక్ష్యంతో స్టాల్స్ ఏర్పాటు చేశామని చెప్పారు. రైతుల అభివృద్ధికి అవసరమైన ప్రతి కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతుందని, శాస్త్రవేత్తలు చెప్పే అంశాలను రైతులు శ్రద్ధగా విని గ్రామాలకు తీసుకెళ్లాలని కోరారు. ఆధునిక సాగు పద్ధతులు, ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు దృష్టి సారించాలని సూచించారు. వ్యవసాయంతో పాటు ఫిషరీస్, హార్టికల్చర్ తదితర అనుబంధ రంగాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని డిప్యూటీ సీఎం తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో జూన్ 30న నిర్వహించాల్సిన రైతు ఆశీర్వాద సభ వర్షాల కారణంగా జూలై 10వ తేదీకి



వాయిదా పడిందన్నారు. తెలంగాణ చరిత్రలోనే అతిపెద్ద రైతు సభను చింతకాని మండలంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సకాలంలో కురవడం లేదని, ఈ ఏడాది నీటి సమస్యలు తలెత్తే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు ఎలా వ్యవసాయం చేయాలనే అంశాలపై వ్యవసాయ శాఖ శాస్త్రీయ సూచనలు అందిస్తోందన్నారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వైరా ప్రాజెక్టుకు గోదావరి జలాలు అందించాలని చేసిన విజ్ఞప్తికి డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకాన్ని వినియోగించుకుంటూ రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా గోదావరి జలాలను వైరా ప్రాజెక్టుకు తరలిస్తున్నామని, దీంతో వర్షాలతో సంబంధం లేకుండా దాదాపు లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందని చెప్పారు. తక్కువ కాలంలో, తక్కువ నీటితో పండే పంటలను రైతులు సాగు చేయాలని సూచించారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్నను కొనుగోలు చేయలేదని, రైతులు నష్టపోకుండా ఉండేందుకు డిప్యూటీ సీఎం రూ.5 వేల కోట్లు కేటాయించి మద్దతు ధరకు మొక్కజొన్న కొనుగోలు చేశారని తెలిపారు. మొక్కజొన్నతో పాటు జొన్న, సోయా తదితర పంటలను కూడా మద్దతు ధరకు కొనుగోలు చేసిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమేనన్నారు.

మొక్కజొన్న విక్రయించిన రైతుల ఖాతాల్లో మద్దతు ధర చెల్లింపులు రేపటిలోగా జమ చేస్తామని స్పష్టం చేశారు. జూలై 10న జరిగే రైతు ఆశీర్వాద సభ చారిత్రక ఘట్టమని, రైతులకు అవసరమైన ప్రతి సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే రైతు ఆశీర్వాద సభకు లక్షలాది మంది రైతులు హాజరై విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఉద్యమాలు, పోరాటాలు, వ్యవసాయ రంగంలో ఖమ్మం జిల్లాకు ఘన చరిత్ర ఉందని, జిల్లాలో అత్యధికంగా ఆయిల్‌పామ్ సాగు జరుగుతోందన్నారు. సంప్రదాయ పంటలతోపాటు ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు దృష్టి సారించాలని, అధిక ఆదాయం వచ్చే పంటలను సాగు చేయాలని సూచించారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల ద్వారా వచ్చే వేతనం కంటే ఆయిల్‌పామ్ సాగుతో అధిక ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం, ప్రకృతి సహకరించక పోయినా రైతు సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారని తెలిపారు. రైతులకు అవసరమైన యూరియాను కేంద్ర ప్రభుత్వంతో చర్చించి సమకూరుస్తున్నామని, యూరియా యాప్ ద్వారా అవసరమైన మేరకే కొనుగోలు చేయాలని సూచించారు. యూరియా యాప్ వల్ల దుర్వినియోగానికి అవకాశం లేకుండా పోయిందన్నారు. రైతులకు వాతావరణ పరిస్థితులు, వర్షాభావ పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తున్నామని, మార్కెట్లో డిమాండ్ ఉన్న వరి విత్తనాలను అందుబాటులో ఉంచామని తెలిపారు. ప్రపంచంలో ఉన్న అత్యాధునిక వ్యవసాయ సాంకేతికతను రైతులకు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మెగా రైతు మేళా, రైతు ఆశీర్వాద సభ నిర్వహణకు అద్భుతమైన ఏర్పాట్లు చేసిన జిల్లా యంత్రాంగం, అధికారులు, సిబ్బందిని మంత్రి అభినందించారు. వ్యవసాయ శాఖ సంచాలకులు గోపి మాట్లాడుతూ వ్యవసాయం, అనుబంధ రంగాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను రైతులకు వివరించేందుకు ఈ మెగా రైతు మేళా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆదర్శ రైతులు అనుసరిస్తున్న వ్యవసాయ విధానాలను ఇతర రైతులకు పరిచయం చేయడం కూడా ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. పంట మార్పిడి విధానం అమలు చేయడం, ఎరువుల వినియోగాన్ని తగ్గించడం, మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటల సాగు, ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ మెగా రైతు మేళా కోసం మొత్తం 150 స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వ్యవసాయ శాఖతో పాటు హార్టికల్చర్, ఫిషరీస్, పశుసంవర్ధక శాఖలు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మెగా రైతు మేళాకు 5 వేల మంది రైతులు వస్తారని అంచనా వేయగా దాదాపు 11 వేల మంది రైతులు హాజరయ్యారని తెలిపారు. రైతుల కోసం ఆధునిక వ్యవసాయ యంత్రాలు, సాంకేతిక పరికరాలను ప్రదర్శనకు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. తక్కువ వ్యయంతో అధిక దిగుబడులు ఎలా సాధించాలి, ఆధునిక సాంకేతికతను వ్యవసాయ రంగంలో ఎలా వినియోగించు కోవాలి అనే అంశాలపై శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పిస్తారని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లాకు విచ్చేయనున్నారని, 'రైతు ఆశీర్వాదం' పేరుతో మూడు లక్షల మంది రైతులతో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు పేర్కొంటూ, రైతులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

## రూ.4.70కోట్లు కొట్టేసిన సైబర్ నేరగాళ్లు

(మొదటి పేజీ తరువాయి...)

వ్యక్తితోపాటు మరొకరిని అరెస్టు చేసి నట్లు సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీజీ శిఖాగోయల్ తెలిపారు. హానర్ హోమ్స్ కంపెనీ ఎండీ స్వప్నకుమార్ పేరిట ఆ కంపెనీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సుధాకర్ వాట్సప్ లో ఇటీవల డబ్బు బదిలీకి సంబంధించి కొన్ని సందేశాలు వచ్చాయి. ఎండీ ఫొటోతో డీపీ ఉండటంతో,ఏ మాత్రం అనుమానించకుండా వాట్సాప్లో పేర్కొన్న రెండు బ్యాంకు ఖాతాలకు సుధాకర్ రూ.1.80కోట్లు,రూ.2.90కోట్ల చొప్పున బదిలీ చేశారు. ఆ తర్వాత స్వప్నకుమార్ ఈ అంశంపై మాట్లాడటంతో మోసపోయి నట్లు గుర్తించి ఈ నెల 2వ తేదీన సైబర్ సెక్యూ రిటీ బ్యూరోలో సుధాకర్ ఫిర్యాదు చేశారు. హానర్ హోమ్స్ నుంచి లక్ష్మి సాయిశ్రీ టీఆ ర్డీ ఇన్ఫ్రాకు రూ.1.80 కోట్లు బదిలీ కావడంతో ఆ ఖాతా గురించి పోలీ సులు ఆరా తీశారు. కొత్తపేటలో నివసిస్తున్న మండవల్లి శివనాగరాజు ఐసీఐసీఐ బ్యాంకులో ఈ కరెంట్ ఖాతా నిర్వహిస్తున్నట్లు గుర్తించిన అతడిని అరెస్టు చేశారు. అప్పటికే నాగరాజు ఖాతాలోకి వచ్చిన రూ.1.80 కోట్లు వివిధ ఖాతాలకు బదిలీ అయినట్లు గుర్తించారు. ఈ లావాదేవీ నిర్వహించినందుకు శివనాగరాజుకు సైబర్ నేరగాళ్లు రూ.4 లక్షలు కమీ షన్గా ఇచ్చినట్లు బయటపడింది. అయితే, తనకు సైబర్ నేరగాళ్లతో పరిచయం లేదని, సత్తుపల్లికి చెందిన దోసపాటి కృష్ణసాయికి తన ఖాతాను అప్పగించానని శివనాగరాజు చెప్పడంతో అతడిని కూడా అరెస్టు చేశారు. సైబర్ నేరగాళ్లకు కృష్ణసాయి ఏజెంట్గా ఉండి మ్యూల్ ఖాతా లను అందిస్తున్నట్లు విచారణలో తేలింది. గతంలోనూ సత్తుపల్లి కేంద్రంగా దాదాపు రూ.600 కోట్లు మ్యూల్ ఖాతాల ద్వారా సైబర్ నేర గాళ్లకు బదిలీ అయ్యాయి.

రాజస్థాన్, తమిళనాడులో జరిగిన సైబర్ నేరాల ద్వారా శివనాగరాజు ఖాతాలకు రూ.2.49 కోట్లు వచ్చినట్లు గుర్తిం చారు. హానర్ హోమ్స్ నుంచి రూ.2.90 కోట్ల బదిలీకి ఉపయోగించిన రచన టెక్నాలజీస్ ,బంధన్బ్యాంకు ఖాతాపై దర్యాప్తు జరుగుతోందని శిఖాగోయల్ తెలిపారు. పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ కంపెనీల ప్రతిని ధులు ఆర్థిక లావాదేవీలకు సంబంధించి వచ్చే సందేశాలను ఫోన్ ద్వారా మాట్లాడి ధ్రువీకరించుకున్న తర్వాతే నిధులు బదిలీ చేయాలని ఆమె సూచించారు. దోసపాటి కృష్ణ సాయి వినాయక గ్రాండ్ హోటల్ కాంప్లెక్స్ లో గల శ్రీ రాఘవేంద్ర ఆన్లైన్ సర్వీస్ సెంటర్ నడుపుతూ స్థానిక అమాయకమైన ప్రజల వద్ద నుంచి క్రెడిట్ కార్డులను తీసుకొని తన అవసరాలకు వినియోగించుకుంటూ, వినియోగదారులను మోసం చేస్తూ ఇలాంటి ఆన్లైన్ మోసాలకు పాల్పడుతున్నాడని ప్రజల ఆరోపణ.

# ఏరియా ఉద్యోగులకు చేంజ్ ఆఫ్ క్వార్టర్ కౌన్సిలింగ్ ఏర్పాటు చేయాలి


- **ఐఎన్టియుసి ఉప ప్రధాన కార్యదర్శి తీగల క్రాంతి కుమార్**




**సత్తుపల్లి జూలై09(ప్రజా జ్యోతి )** స్థానిక సత్తుపల్లి సింగరేణిలో తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ , ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు సత్తుపల్లిలో ఉద్యోగులకు చేంజ్ ఆఫ్ క్వార్టర్ కౌన్సిలింగ్ నిర్వహించాలని, సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా గురువారం కలిసి వినతి పత్రం సమర్పించిన ఐఎన్టీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి తీగల క్రాంతి కుమార్. సత్తుపల్లి ఏరియా పరిధిలోని జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి,జే.వి.యర్ సి.హెచ్.పి ప్రాజెక్టులలో పనిచేస్తున్న ఉద్యోగులకు సింగరేణి సంస్థ 2021 సంవత్సరంలో కౌన్సిలింగ్ నిర్వహించి,పి.వి.ఎన్ సెంటినరీ కాలనీలో డబుల్ బెడ్ రూమ్ క్వాటర్స్ అలాట్మెంట్ చేసినందుకు సింగరేణి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేస్తూనే,సుమారు ఐదు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ సత్తుపల్లిలో ఉద్యోగులకు ఇప్పటివరకు చేంజ్ ఆఫ్ క్వార్టర్ కౌన్సిలింగ్ పెట్టకపోవడం వల్ల కార్మికులు ఇబ్బంది పడుతున్నారని , సత్తుపల్లి సింగరేణి సంస్థ లో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్నటువంటి సీనియార్టీ ఉద్యోగులు , వివిధ డెసిగ్నేషన్లకు సంబంధించిన ఉద్యోగుల సంక్షేమం దృష్ట్యా సీనియారిటీ ప్రాతిపదికన చేంజ్ ఆఫ్ క్వార్టర్ కౌన్సిలింగ్ నిర్వహించాలని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్, ఐఎన్టీయూసీ తరపున కోరమని తెలియజేశారు. ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ సానుకూలంగా స్పందించి కౌన్సిలింగ్ నిర్వహించుటకు సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు పంపిస్తానన్నారని తెలియజేశారు.

# మధుబాబు పుట్టినరోజు సందర్భంగా మెగా హెల్త్ క్యాంప్

- **ఉచిత మెడికల్ క్యాంపు ని సద్వినియోగం చేసుకోండి**
- **సర్పంచ్ రేవతి, గ్రామ శాఖ అధ్యక్షుడు కావేటి అప్పారావు**





**సత్తుపల్లి జూలై09(ప్రజా జ్యోతి )** గంగారం గ్రామానికి ఆరాధ్యుడు,అభివృద్ధికి విధేయుడు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకట రామిరెడ్డి (చిట్టి నాయన ) వారి తనయుడు గంగారం శ్రీమంతుడు దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు ) శుక్రవారం ఆయన పుట్టినరోజు సందర్భంగా, సత్తుపల్లి పట్టణంలోని న్యూ స్టార్ మల్టీ స్పెషాలిటీ డాక్టర్ సురేష్ రామాల ఆధ్వర్యంలో జలగం నగర్ చెరువు దగ్గర ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ కాకర్ల రేవతి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కావేటి అప్పారావు గురువారం తెలిపారు. మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేపించి, ఉచితంగా పరీక్షలు నిర్వహించి,మందులను పంపిణీ చేస్తారు కాబట్టి, ప్రతి నిరుపేద గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు,ఈ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. చిన్నపిల్లల డాక్టర్ ఉన్నారు కాబట్టి పిల్లల కూడా తమ అనారోగ్య స్థితిని తెలియజేసి మందులు తీసుకోవాలని, సూచించారు.

# రైతు ఆశీర్వాద సభకు ముందే రుణమాఫీ పూర్తి చేయాలి

- **మండలంలో రుణమాఫీకి నోచుకోని 3,496 మంది రైతులను వెంటనే ఆదుకోవాలి**
- **కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే చేతల్లో చూపాలి**
- **సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు**




**బోనకల్, జులై 9 (ప్రజా జ్యోతి ):** రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని చెబుతున్న నేపథ్యంలో, రుణమాఫీకి నోచుకోని రైతులకు వెంటనే పూర్తి స్థాయిలో పంట రుణమాఫీ అమలు చేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని తూము ప్రకాష్ రావు భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆనందరావు మాట్లాడుతూ.. బోనకల్ మండలంలో మొత్తం 7,820 మంది రైతులు రైతుబంధు కోసం దరఖాస్తు చేసుకోగా, వారిలో రెండు లక్షల లోపు పంట రుణాలు ఉన్న 4,974 మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అమలైందన్నారు. అయితే రెండు లక్షలకు పైగా పంట రుణాలు ఉన్న 3,496 మంది రైతులు ఇప్పటికీ రుణమాఫీకి నోచుకోక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వ్యవసాయ పెట్టుబడులు, ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు, కూలీల ఖర్చులు పెరగడంతో రైతులపై అప్పుల భారం మరింత పెరిగిందన్నారు. ప్రకృతి వైపరీత్యాలు, గిట్టుబాటు ధరలు లేకపోవడం, బ్యాంకుల రుణాల ఒత్తిడి కారణంగా రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో పూర్తి స్థాయిలో రుణమాఫీ అమలు చేయకపోవడం రైతులను మరింత ఇబ్బందుల్లోకి నెడుతోందని అన్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నెల 10వ తేదీన నిర్వహించనున్న "రైతు ఆశీర్వాద సభ"కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు హాజరై రైతులకు వ్యవసాయ సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించనున్నారని తెలిపారు. అయితే సభల్లో హామీలు, ప్రసంగాలు చేయడం కంటే ముందుగా రుణమాఫీకి నోచుకోని రైతులందరికీ పూర్తి స్థాయిలో రుణమాఫీ అమలు చేసి ప్రభుత్వ చిత్తశుద్ధిని చాటుకోవాలని ఆయన కోరారు. రైతులపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే రెండు లక్షలకు పైగా పంట రుణాలు ఉన్న రైతులకు కూడా ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ప్రచార సభల కంటే రైతుల సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వాలని, బోనకల్ మండలంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్న రైతులందరికీ తక్షణమే న్యాయం చేయాలని యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో ఏఐకేఎస్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి జక్కుల రామారావు, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి ఆకెన పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఐఐటీ విజేతలకు స్ఫూర్తి చేయూత

- **ప్రతిభకు ప్రోత్సాహం విద్యార్థులకు రూ 10 వేల చెక్కుల పంపిణీ**

**కల్లూరు, జూలై 09 :** **ప్రజా జ్యోతి** కల్లూరు స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో బాసర ఐఐఐటీ లో ప్రవేశం పొందిన కల్లూరు మున్సిపాలిటీ పరిధికి చెందిన నలుగురు విద్యార్థులకు స్ఫూర్తి ఫౌండేషన్ దాతల సహకారంతో గురువారం ఒక్కొక్క విద్యార్థికి 10 వేల రూపాయలు చొప్పున ప్రోత్సాహక నగదు చెక్కులను అందజేశారు.విద్యార్థులు రమణ శివ నందిని తండ్రి(నగరంగారావు), షేక్ ఫరీదా (తండ్రి లాల్ మియా), కోరుట్ల జోస్వాతిక (తండ్రి విజయ్ కుమార్) మోదుగు రామ్ చరణ్ (తండ్రి వెంకటకృష్ణ) లను ఘనంగా అభినందించారు. అభినందనీయ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ మాట్లాడుతూ పేద కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులు తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి ప్రభుత్వ పాఠశాలలో శ్రమించి చదివి బాసర ఐఐఐటీ లో సీట్లు సాధించడం అభినందనీయమని అన్నారు. ఇటువంటి విజయాలు ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించే సామర్థ్యం కలిగి ఉన్నారని బాలికలు ఆత్మవిశ్వాసం తో పాటు స్వీయ రక్షణ పై కూడా అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి ఉబ్బన బాబురావు మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు కారణంగా ఉన్నత విద్యకు దూరమవుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులకు స్ఫూర్తి ఫౌండేషన్ అండగా నిలుస్తుందని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరంలో కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి బాసర ఐఐఐటిలో సీట్లు సాధించే ప్రతి విద్యార్థికి ఇదేవిధంగా ఆర్థిక సహాయం అందించనున్నట్లు పౌండేషన్ చైర్మన్ నిర్ణయాన్ని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శీలం కోటేశ్వరి, నాయకులు యాస శ్రీకాంత్, ఫౌండేషన్ కమిటీ సభ్యులు యు. బాబురావు, జె.రామకృష్ణ, కె. వెంకటేశ్వర్లు, యు. వేణుబాబు, సిహెచ్. కృష్ణ, ఎం వెంకటేశ్వరరావు, షేక్ ముజీమ్, దామాల దయాకర్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




# నజీమాకు చికిత్సకు ఎల్.వో.సి రూ..5 లక్షల చెక్కు అందజేత

- **ఎమ్మెల్యే రాగమయి**



**సత్తుపల్లి జూలై09(ప్రజా జ్యోతి )** ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న బాధితురాలని గమనించిన సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ షేక్ నజీమా కు వైద్యానికి రూ 5 లక్షల రూపాయలు ఖర్చవుతాయని తెలియడంతో, గురువారం ఆమె చికిత్సకు ఎల్.ఓ.సి ను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేదల అభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని, నిరుపేదల అభివృద్ధి చెందటమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని, నజీమా మంచిగా చికిత్స చేపించుకొని మంచి ఆరోగ్యం తో తిరిగి రావాలని మనస్ఫూర్తిగా కోరినారు. ఆమె వెంట 9వ వార్డు కౌన్సిలర్ జగన్నాథం శ్రీను, 8వ వార్డ్ కౌన్సిలర్ శరత్ చంద్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు కమల్ పాషా ఉన్నారు.

# బాలికలు ఆరోగ్యంగా ఉంటేనే చదువులో రాణించగలరు

- **జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి. రామారావు**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** బాలికలు ఆరోగ్యంగా ఉంటేనే విద్యాభ్యాసంలో రాణించి, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోగలరని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి. రామారావు అన్నారు. గురువారం ఖమ్మం పట్టణంలోని న్యూ బస్టాండ్ సమీపంలో ఉన్న కస్తూర్బా బాలికల విద్యాలయంలో నిర్వహించిన జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవ అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఈ నెల 13-07--2026న నిర్వహించే జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో ప్రతి విద్యార్థి తప్పనిసరిగా పాల్గొని ఆల్బెండజోల్ మాత్రను నమిలి మింగాలని సూచించారు. భోజనం అనంతరం మాత్రను తీసుకోవడం ద్వారా నులిపురుగుల సమస్యను సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు.నులిపురుగుల వల్ల పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపం,ఎదుగుదల మందగించడం,చదువుపై ఏకాగ్రత తగ్గడం వంటి సమస్యలు ఏర్పడతాయని, ఆల్బెండజోల్ మాత్ర తీసుకోవడం ద్వారా ఈ సమస్యలను నివారించి పిల్లల ఆరోగ్యాన్ని కాపాడవచ్చని వివరించారు.అలాగే వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ భోజనం చేసే ముందు, మలవిసర్జన అనంతరం తప్పనిసరిగా సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, గోళ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిశుభ్రమైన తాగునీటిని వినియోగించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచాలని విద్యార్థినులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది , విద్యార్థినులు పాల్గొన్నారు.



## గురుకుల పాఠశాల కమిటీలు ప్రమాణా స్వీకారం



**నేలకొండపల్లి, జులై 9 ప్రజా జ్యోతి :** స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ఎన్నికలలో విజేతలుగా నిలిచిన పలు కమిటీ ప్రతినిధులు గురువారం ప్రమాణాస్వీకారం చేశారు. ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థుల కు వచ్చిన ఓట్ల ను ఎన్నికల అధికారి, ప్రిన్సిపాల్ జీ.శ్రీలత సమక్షంలో ఓట్ల ను లెక్కించారు. కాలేజీ పీపుల్ లీడర్ (సీపీఎల్) గా కె.స్వాతిక (బైపీసీ సెకండ్ హియర్) 280 ఓట్లు వచ్చాయి. అదే విధంగా స్కూల్ పీపుల్ లీడర్ (ఎసీపీఎల్) గా పదో తరగతి కి చెందిన పి.కీర్తి కి 146 ఓట్లు వచ్చాయి. లిటరరీ లీడర్ గా పదో తరగతి కి చెందిన దుర్గాసౌమ్య శ్రీ కి 214 ఓట్లు వచ్చాయి. కల్చరల్ కమిటి లీడర్ గా పదో తరగతి కి చెందిన డి.భవిష్య కు 117 ఓట్లు పడ్డాయి. స్పోర్ట్స్ లీడర్ గా 9 వ తరగతి కి చెందిన శ్రీపూజిత కు 126 ఓట్లు రావటంతో వీరిని విజయం సాధించినట్లు ఎన్నికల అధికారిగా ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన ప్రతినిధులతో ప్రమాణాస్వీకారం చేయించారు. విద్యార్థినుల కోసం తాము చిత్తశుద్ధితో పని చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయండి

**నేలకొండపల్లి, జులై 9 ప్రజా జ్యోతి :** రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కోనాయిగూడెం కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు పాకనాటి కన్నారెడ్డి కోరారు. గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయ న మాట్లాడారు...చింతకాని మండలంలోని జగన్నాధపురం లో జరిగే సభకు గ్రామం నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని సూచించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్రెడ్డి సూచనల మేరకు రైతులు పెద్ద ఎత్తున తరలిస్తున్నట్లు తెలిపారు. గ్రామం నుంచి రెండు బస్సులు మహిళలు, రైతులు అధిక సంఖ్యలో తరులుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నుంచి లబ్ధిపొందిన లబ్దిదారులు సభ కు ఉత్సాహంతో కదం తొక్కనున్నట్లు తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో వార్డు సభ్యులు చెరుకుపల్లి వెంకటమ్మ, కొత్తపల్లి వీరమ్మ, ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి రాజేష్, పార్టీ నాయకులు 'మేకల ఆర్జున్, తిగుళ్ల భవాని, మేకల వెంకటేశ్వర్లు, వడ్లమూడి నర్సయ్య, కొత్తపల్లి నవీన్, తోట సురేష్, ఆనం వెంకటరెడ్డి, బోయిన కొండలు, కుమ్మరి నాగమణి, కర్ల ఆశోక్, మందడి నాగ శ్రీను, చెరుకుపల్లి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## అన్నం శ్రీనివాసరావు కు సన్మానం

**నేలకొండపల్లి, జూలై 9 ప్రజా జ్యోతి:** సామాజిక వేత్త అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు ను గురువారం మండల కేంద్రంలో ఘనంగా సన్మానించారు. జిల్లాలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ ఆదర్శంగా నిలిచిన అన్నం శ్రీనివాసరావు సేవలు ప్రశంసనీయం అన్నారు. ఎందరికో స్ఫూర్తిదాయకం అన్నారు. కరోనా సమయంలో ఆయన అనేక మంది ప్రాణాలను కాపాడరని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు కూడ భయపడి దగ్గరకు వెళ్లిన సందర్భంలో కూడ ఆయన చేసిన సేవలు ప్రశంసనీయం అన్నారు. ఎన్నో అవార్డులు పొంది సమాజం లో. సేవలకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ మండల అధ్యక్షుడు తెల్లగొర్ల లింగస్వామి, వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు జెర్రిపోతుల సత్యనారాయణ, కట్టెకోల చిన్నికృష్ణ, ఉసిరికాయల శ్రీనివాసరావు, డి.శ్రీనివాసరావు, మాగి చక్రపాణి, పోన్నగాని శ్రీనివాసరావు, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ సిబ్బంది దాడులతో భయభ్రాంతులు

- ఎత్తుకెళ్లిన సామాన్లను తిరిగి ఇవ్వాలి
- విలేకర్ల సమావేశంలో బాధితులు రాము పెరుమాళ్, రాము సుధ




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** అన్ని అనుమతులున్నా మున్సిపల్ సిబ్బంది మాత్రం తమ ఇంటిపై దాడి చేసి తినుబండారాలు తయారు చేసే సామాన్లను ఎత్తుకెళ్లారని , ఎప్పటికప్పుడు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని బాధితులు రాము పెరుమాళ్, రాము సుధ ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి పక్కనున్న v6 విలేకరి ఖధీర్ తో ములాఖత్ అయి తమ సామాన్లను ఎత్తుకెళ్లారని ఆరోపించారు. ఖమ్మం లోని ప్రెస్ క్లబ్ లో గురువారం మధ్యాహ్నం జరిగిన విలేకరుల సమావేశంలో వారు తమ గోడును వెళ్లబోసుకున్నారు.చిన్న చిన్న తినుబండారాలు తయారు చేసి అమ్ముకుని బతుకుతున్న తమపై మున్సిపల్ సిబ్బంది, అధికారుల దాడులు పెరిగాయని, అన్ని అనుమతులున్నా తమను ఇబ్బంది పెడుతున్నారని పేర్కొన్నారు. తాము తయారు చేసే వంటల వల్ల పొగ వస్తోందని,దీని వల్ల తాము ఇబ్బంది పడుతున్నామంటూ ఇంటి పక్కనున్న V6 విలేకరి ఖధీర్ బెదిరిస్తూ దౌర్జన్యం చేశాడని, దీనిపై పోలీసులకు పిర్యాదు చేసినా 6 నెలలు గా పట్టించుకోలేదని తెలిపారు.తమకు జరిగిన దాడిపై ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ పెట్టడం జరిగిందని భాదితులు రాము పెరుమాళ్, రాము సుధా మానవహక్కుల కమిషన్ కు,రాష్ట్ర పోలీసు డీజీపీకి రాతపూర్వకంగా దరఖాస్తులు పంపించారని దానితో ఇటీవల సదరు విలేకరి ఖధీర్ పై కేసు నమోదు అయిందన్నారు. కేసు నమోదు అయిన మరుసటి రోజు మున్సిపల్ సిబ్బంది వచ్చి వంట సామాన్లను తీసుకెళ్లారని పేర్కొన్నారు. మున్సిపల్ అధికారుల కాళ్లా వేళ్లా పడి సామాన్లను తెచ్చుకున్నామని, తినుబండారాల తయారీ, అమ్మకంతోనే తమ జీవనమని తెలిపారు. బుధవారం హైదరాబాద్ గాంధీ భవన్లో మంత్రి వి.వివేక్ ప్రజాదర్బార్ నిర్వహిస్తున్న విషయం తెలుకొని హైదరాబాద్ వెళ్లి వినతి పత్రం అందజేశారు. అదే విధంగా బంజారా హిల్స్ రోడ్ 12లో ఉన్న V6 ప్రధాన కార్యాలయంలో కూడా ఖధీర్ వల్ల జరిగిన అన్యాయంపై పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. తాజాగా గురువారం మున్సిపల్ సిబ్బంది మళ్ళీ వచ్చి తమ వంట సామాన్లను ఎత్తుకెళ్లారని ఆరోపించారు. విలేకరి మాటలు విని ప్రతి సారి మున్సిపల్ సిబ్బంది దాడులు చేస్తూ భయ భ్రాంతులకు గురి చేయడం దారుణమన్నారు. తాము ఇంట్లో లేకున్నా గేట్ తాళాలు పగులగొట్టి సామాన్లను ఎత్తుకెళ్లిన మున్సిపల్ సిబ్బంది పై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

## అభివృద్ధికి చిరునామా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే రాగమయి

- గృహప్రవేశ వేడుకల్లో ఎమ్మెల్యే







**సత్తుపల్లి జూలై09(ప్రజా జ్యోతి)** అభివృద్ధికి చిరునామా కాంగ్రెస్ పార్టీ అని,సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. మండల పరిధిలోని సిద్ధారం గ్రామానికి చెందిన నంది కోలా కుమారి యాకోబు వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేసింది. వాళ్లు ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకొని, గురువారం గృహప్రవేశం కోసం అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. గృహప్రవేశం చేసేందుకు ఎమ్మెల్యేకు ఆహ్వానం పంపించగా,ఆమె ఇందిరమ్మ ఇంటిని గృహప్రవేశం చేసినారు. దంపతులకు సీఎం రేవంత్ రెడ్డి ఫ్రైమ్ అందజేసి, త్వరగా నిర్మాణం పూర్తి చేసుకున్నందుకు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలు నుంచి ఇందిరమ్మ ఇంటి కోసం ఎదురుచూపులు చూసి, ఈరోజు గృహప్రవేశం చేస్తుంటే వారె నోముల్లో ఆనందం వెలకట్టలేనిదని అన్నారు. నిరుపేదల లో ఆనందం చూడటమే కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కి చిరునామా అని అన్నారు.అనంతరం ఎమ్మెల్యేను బొకే,శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్పర్సన్ రెహనా కమల్, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,కొండా వినయ్, మోరంపూడి గోపాల కృష్ణ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, జయరాజు, కాంగ్రెస్ నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ద్వారకా సాయి శాంతి మందిరం వార్షికోత్సవ వేడుకలు



**సత్తుపల్లి జూలై09(ప్రజా జ్యోతి )** పట్టణంలోని ద్వారకాపురి కాలనీ శ్రీ ద్వారకా సాయి శాంతి మందిరం 19వ వార్షికోత్సవ వేడుకలు ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల వెంకటరమణ శాస్త్రి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు కాకడ హారతి, పంచామృత అభిషేకం ,శాంతి హోమం, మధ్యాహ్నం హారతి ,సాయం సంధ్య హారతి ,సాయి చాలీసా తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పూజారులు శేఖర్ శాస్త్రి, ప్రవీణ్ శాస్త్రి, భక్తులు పాల్గొన్నారు.

## ఫుడ్ స్టోరేజ్ నిర్మాణ పనులు పరిశీలన

- పరిశీలించిన బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉపసర్పంచ్ బానోతు కొండ

**బోనకల్, జులై 09(ప్రజా జ్యోతి):** బోనకల్ మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ఫుడ్ స్టోరేజ్ (ఆహార ధాన్యాల నిల్వ గోదాం) పనులను గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉపసర్పంచ్ బానోతు కొండ గురువారం పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని పరిశీలిస్తూ, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని వారు సూచించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ ఫుడ్ స్టోరేజ్ నిర్మాణం పూర్తయిన తర్వాత రైతులు పండించిన వరి, మొక్కజొన్న తదితర ధాన్యాలను శాస్త్రీయ పద్ధతిలో భద్రపరిచే అవకాశం కలుగుతుందని తెలిపారు. దీంతో ధాన్యం వర్షాలు, తేమ, పురుగుల బారిన పడకుండా రక్షణ లభించడంతో పాటు, కొనుగోలు ప్రక్రియ మరింత సులభతరం అవుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా రైతులు తమ పంటను సురక్షితంగా నిల్వ ఉంచుకునే సౌకర్యం ఏర్పడి, ధాన్య నాణ్యత కాపాడబడటంతో పాటు వ్యవసాయ రంగానికి ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. ఈ గోదాం అందుబాటులోకి రావడం ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందడంతో పాటు స్థానిక వ్యవసాయాభివృద్ధికి కూడా దోహదపడుతుందని వారు ఈ సందర్భంగా తెలియజేశారు.



# రైతు మేళాకు తరలిన వెంకటగిరి రైతులు




**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలం జగన్నాధపురం, మత్కేపల్లి, నామవరం గ్రామాల్లో నిర్వహిస్తున్న రైతు సదస్సు నేపథ్యంలో గురువారం రైతులకు వ్యవసాయంలో ఆధునిక సాగు పద్ధతులు, నాణ్యమైన విత్తనాల వినియోగం, వ్యవసాయ యాంత్రికరణపై అవగాహన కల్పించేందుకు ఏర్పా టు చేసిన రైతు మేళాకు వెంకటగిరి గ్రామ రైతులు పెద్ద ఎత్తున బయలుదేరారు. వెంకటగిరి గ్రామంలోని రైతులకు సమాచారం అందించిన వ్యవసాయ శాఖ ఏఈఓ ఆ దర్శ్‌తో పాటు గ్రామ కాంగ్రెస్ నాయకుడు కందుకూరి వెంకటనారాయణ రైతులతో పాటు రైతు మేళాకు వెళ్లా రు.ఈ మేళాకు బుర్ర రాధాకృష్ణ, బట్టు ఉపేందర్, మొర్రి మేకల నాగేశ్వరావు, బైరు ఉపేందర్, గోగుల నరసింహారా వు, గోగుల వెంకటేశ్వర్లు, దగ్గుపాటి ముత్తేశం, దగ్గుపాటి గోపయ్య, పెద్ద పోలు బాల కృష్ణ, తోడేటి పవన్ తదితర వెంకటగిరి గ్రామ రైతులు హాజరయ్యేందుకు బయలుదేరారు.రైతు మే ళాలో ఆధునిక వ్యవసాయ సాంకేతిక త, మెరుగైన విత్తనాల ఎంపిక, యాం త్రిక వ్యవసాయ పరికరాల వినియోగంపై నిపుణులు రైతులకు అవగాహన కల్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## పొన్నెకల్లు స్టేజి వద్ద విషాదం... రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

- తల్లంపాడు గ్రామానికి చెందిన 17 ఏళ్ల షేక్ మోసిన్ గా గుర్తింపు
- మరో యువకుడికి తీవ్ర గాయాలు, ఆసుపత్రికి తరలింపు



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఖమ్మం రూరల్ మండలంలోని పొన్నెకల్లు స్టేజి సమీపంలో ఖమ్మం–సూర్యాపేట జాతీయ రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదం విషాదాన్ని నింపింది. ఈ ప్రమాదంలో తల్లంపాడు గ్రామానికి చెందిన షేక్ మోసిన్ (17) అక్కడికక్కడే మృతి చెందగా, మరో యువకుడు ఎస్కే జహీర్ తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, షేక్ మోసిన్, ఎస్కే జహీర్ ఇద్దరూ తల్లంపాడు గ్రామంలోని తమ ఇంటి నుంచి ద్విచక్ర వాహనంపై ఖమ్మం వైపు బయలుదేరారు. పొన్నెకల్లు స్టేజి సమీపానికి చేరుకోగానే వాహనం అదుపుతప్పి ప్రమాదానికి గురైనట్లు సమాచారం. ఈ ఘటనలో షేక్ మోసిన్ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్కే జహీర్‌కు చేయి విరగడంతో పాటు ఇతర గాయాలు కావడంతో స్థానికులు వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించారు.ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు. యువకుడి మృతితో తల్లంపాడు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## రైతు ఆశీర్వాద బహిరంగ సభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

- అన్ని గ్రామాలలో ప్రసారం నిర్వహించిన నాయకులు

**కారేపల్లి, జూలై 9, ప్రజా జ్యోతి:** నేడు చింతకాని మండలం జగన్నాధపురం లో జరుగు రైతు ఆశీర్వాద బహిరంగ సభ కు సంబంధించిన గోడ ప్రతులను మండల కాంగ్రెస్ శ్రేణులు మండల పరిధి లో అన్ని గ్రామాలలో ఆవిష్కరణ చేసి గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యల్లో హాజరు కావాలని ప్రజలకోసం పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వాదించాలని కోరారు, ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రామ్మూర్తి నాయక్, కాంగ్రెస్ పార్టీ సింగరేణి మండల అధ్యక్షులు తోటకూరి రాంబాబు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస్ రావు,జిల్లా నాయకులు గుగులోత్ భీముడు నాయక్, సొసైటీ డైరెక్టర్ అడ్డగోడా ఐలయ్య, మాజీ ఎంపీటీసీ పెద్దబోయిన ఉమా శంకర్, కో ఆప్షన్ మాజీ సభ్యులు హనీఫ్, మాజీ సర్పంచ్ నరేష్ వివిధ గ్రామల సర్పంచ్ లు ఉమారాణి, మోతి వీరాస్వామి, బాలు,టోనీ, హీరాలాల్, పద్మావతి వెంకటేశ్వర్లు, లలిత, భూలి, క్రిష్ణవేణి,రాజు, వరలక్ష్మి,, హేమలత, ఎల్లయ్య, మత్రు, హనుమంతారావు, కిషోర్, నాయకులు సాయిని తిరుపతయ్య, చెరుకూరు వెంకటేశ్వర్లు, మూడు శ్రీను, ఎడారి లక్ష్మీనారాయణ, అప్పరావు ,లక్ష్మి ,వీరన్న పాల్గొన్నారు.



## ఓట్లు తొలిగింపు పై చేస్తున్న విష ప్రచారం ను తిప్పికొట్టాలి

- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నంబూరి రామలింగేశ్వరరావు




**నేలకొండపల్లి, జులై 9 ప్రజా జ్యోతి:** కేంద్ర ప్రభుత్వం ఓట్లు తొలిగిస్తుందని ప్రతిపక్షాలు చేస్తున్న విషప్రచారం ను తిప్పికొట్టాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నంబూరి రామలింగేశ్వరరావు సూచించారు. మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో సర్ కార్యక్రమం పై అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...సర్ కార్యక్రమం ప్రతీ 12 ఏళ్ల కు ఒకసారి ఎన్నికల సంఘం చేపట్టే ప్రక్రియ అన్నారు. ఈ నెల 24 వరకు సర్ కార్యక్రమం జరుగుతుందన్నారు. బూత్ స్థాయి ఏజెంట్ లు అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. సర్ పై బూత్ స్థాయి లో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సదస్సులో సర్ జిల్లా కన్వీనర్ శ్యామ్ రాథోడ్, జిల్లా కోశాధికారి కె. లక్ష్మినారాయణ, పాలేరు ఇంచార్జీ నకిరికంటి వీరభద్రం, మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, భువనాసి దుర్గారావు, ఉపేందర్రెడ్డి, పురాణం దివాకర్, బాజా రామకృష్ణ, మల్లెబోయిన గోవిందరావు, కొండా హర్షవర్ధన్, సయ్యద్ మోహినుద్దీన్, పుట్టా సత్యనారాయణ, గెల్లా చక్రపాణి, కందరబోయిన గోపి, జెల్లా సురేష్, పోతనబోయిన శేషగిరి, లింగనబోయిన వెంకటేశ్వర్లు తధితరులు పాల్గొన్నారు.

## నేటి విద్యాసంస్థల బంద్ సహకరించండి

- సమస్యలపై ఎంఈవోకు వినతి



**కారేపల్లి, జూలై 9, ప్రజా జ్యోతి:** విద్యారంగ సమస్యల పరిష్కారానికి నేడు శుక్రవారం విద్యార్థి సంఘాలు నిర్వహించు రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ కు సహకరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ ) సింగరేణి మండల అధ్యక్షుడు చిలుముల భరత్, భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) మండల కార్యదర్శి ఆదేర్ల వినయ్ కుమార్ కోరారు. ప్రయివేటు విద్యా సంస్థల ఫీజు దోపిడిని నివారించాలని, ప్రభుత్వ బడులలో వసతుల కల్పన, ఫీజు రియాంబర్స్ మెంట్ , ఉపకార వేతనాలు విడుదల చేయాలని కోరుతూ సింగరేణి మండల విద్యాశాఖాధికారి దుగ్గిరాల జయరాజుకు గురువారం వినతిపత్రం అందజేశారు. మండలంలోని పాఠశాలలో బంద్ పై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అధిక ఫీజులు వసూళ్లు, పాఠశాలలు, కళాశాలలో కేజీ టు పీజీ వరకు మౌలిక సౌకర్యాలు కల్పించాలని, నాణ్యమైన విద్యను అందించాలని, పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ , స్కాలర్షిప్ స్టైఫండ్, బిల్లులు, కాస్మోటిక్ చార్జెస్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్య సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న బంద్ ను జయప్రదం చేయాలని కోరారు.

## పంచాయతీ అభివృద్ధికి సహకరించాలి మేజర్

- పంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి



**నేలకొండపల్లి, జూలై 9 ప్రజా జ్యోతి :** మేజర్ పంచాయతీ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని నేలకొండపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి కోరారు. మేజర్ పంచాయతీ లోని 13 వ వార్డు లో నూతనంగా మంజూరైన సీసీ రోడ్ల కు గురువారం సర్పంచ్ శంఖుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు...మేజర్ పంచాయతీ లో అన్ని వార్డుల ను దశల వారీగా అభివృద్ధి చేసేందుకు కార్యచరణ ను రూపొందించినట్లు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా మేజర్ పంచాయతీ అభివృద్ధే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు తెలిఫారు. పంచాయతీ అభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని కోరారు. పంచాయతీ పన్నులు చెల్లించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ "మహేష్, వార్డు సభ్యులు కొడిరెక్క వినోద్, మన్నె సుప్రజ, వాసు, మాజీ సర్పంచ్ లు రాయపూడి నవీన్, వెంకన్న, మాజీ ఎంపీటీసీ బొడ్డు బొందయ్య, పుసుపులేటి ఉపేందర్, లక్కం ఏడుకొండలు, కొడిరెక్క శ్రీకాంత్, నూకల నరేష్, నాగార్జున, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతే ప్రగతికి పునాది పారిశుద్ధ్య కార్యక్రమానికి శ్రీకారం

- 28వ వార్డు సీపీఐ కౌన్సిలర్ దండి రంగారావు




**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ప్రజల సహకారంతో ఏదులాపురం మున్సిపాలిటీలోని 28వ వార్డును ఆదర్శ స్వచ్ఛ వార్డుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని సీపీఐ కౌన్సిలర్ దండి రంగారావు తెలిపారు. గురువారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ...ప్రతి కుటుంబం తమ ఇంటిని ఎలా పరిశుభ్రంగా ఉంచుకుంటుందో, అదే బాధ్యతతో కాలనీలు, వీధులు, పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పరిశుభ్రమైన వాతావరణం ప్రజల ఆరోగ్యానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. వార్డులో ఎక్కడా చెత్తాచెదారం పేరుకుపోకుండా పారిశుద్ధ్య సిబ్బంది నిరంతరం శుభ్రత చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఇంతటి మంచి కార్యక్రమానికి ప్రజలు కూడా తమ సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, మల్టీపర్పస్ వర్కర్స్ పాల్గొన్నారు.

## నూతన వధూవు వరులను ఆశీర్వదించిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల



**చింతకాని జులై 09 ప్రజాజ్యోతి :** మండలం కొదుమూరు గ్రామానికి చెందిన రాచబంటి వెంకటేశ్వర్లు జయమ్మ గార్ల ఏకైక పుత్రుడు కిరణ్ వివాహం జ్యోతి ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఆ వివాహానికి ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల నాయకులు మంకెన రమేష్, జిల్లా రైతు సంగం అధ్యక్షులు మాదినేని రమేష్, చింతకాని సొసైటీ వైస్ చైర్మన్ మాదినేని రవి, బొగ్గరపు రాంబాబు పిన్నెల్లి శ్రీనివాస్ అడ్వకేట్ కన్నెబోయిన నాగేశ్వర రావు, నన్నక నరసింహారావు, మాజీ సర్పంచ్ రచ్చబంటి రమేష్, మేకపోతుల సైదేశ్వర రావు, ఉప సర్పంచ్ చిట్టీమోదు రాంబాబు.

## రాజీవ్ గృహకల్ప కాలనీలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం ఘనంగా ప్రారంభం

- చైర్ పర్సన్ పోకబత్తిని అనిత వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్




**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి** ఏదులాపురం మున్సిపాలిటీ 2వ వార్డు పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో వార్డు కౌన్సిలర్ ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబతిని అనిత , వైస్ చైర్‌పర్సన్ తమ్మినేని నవీన్ ప్రారంభించారు.వారు మాట్లాడుతూ పరిశుభ్రమైన పరిసరాలే ప్రజారోగ్యానికి పునాది అని, ప్రతి పౌరుడు పారిశుధ్య పరిరక్షణలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. కాలనీలో పేరుకుపోయిన చెత్తను తొలగించడం, మురుగు కాలువలను శుభ్రపరచడం, దోమల నివారణ చర్యలు చేపట్టడం ద్వారా పరిసరాలను పరిశుభ్రంగా మార్చేందుకు చర్యలు చేపట్టారు. ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుతూ మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో 26వ వార్డు కౌన్సిలర్ దివ్య , వార్డు ఆఫీసర్ నరేష్‌గారు, 2వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏనుగు మహేష్, సెక్రటరీ ఎస్.కె. యాకూబ్ , డీవీఎన్ శరత్ , అక్కిరాజు నరేష్, పాలకుర్తి రామారావు , కందుల బాబు , రఫీ , జానీ , డ్వాక్రా మహిళలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సింగరేణి మండలంలో విస్తృతంగా పర్యటన

- బానోత్ మనీషా లక్ష్మి మదన్ లాల్



**కారేపల్లి, జూలై 9, ప్రజా జ్యోతి:**సింగరేణి మండలం బీఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకురాలు బానోత్ మనీషా లక్ష్మి మదన్ లాల్ సింగరేణి మండలంలో గురువారం విస్తృతంగా పర్యటిస్తూ పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఇటీవల అనారోగ్యం, ప్రమాదాలు ,కుటుంబ విషాదాలను ఎదుర్కొన్న కుటుంబ సభ్యులను కలిసి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని, ధైర్యంగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా మాదారం గ్రామ ఉపసర్పంచ్ బానోత్ లాలు, పేరుపల్లి గ్రామానికి చెందిన బుడిగ శ్రీను,పాత కమలాపురం మాజీ సర్పంచ్ దివంగత తేజవత్ బాబురావు కుటుంబ సభ్యులను, భూక్యా జీవన్ కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ పర్యటనలో మాజీ జెడ్పీటీసీ వాంకుడోత్ జగన్, డొంకెన రవీందర్, మాజీ దిశ కమిటీ మెంబర్ లకావత్ లక్ష్మణ్ ,జిల్లా మైనార్టీ నాయకులు, ఎస్కే గౌసుద్దీన్, పేరుని వెంకటేశ్వర్లు, యువజన నాయకులు జడల కళ్యాణ్,రామారావు, హరీష్, గంగారబోయిన మురళి, పిల్లలమర్రి వెంకటేష్,మధు, పెద్దబోయిన సురేష్, సంపత్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి బానోతు కిషోర్



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** చింతకాని మండలం జగన్నాధపురంలో నేడు మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించనున్న రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు బానోతు కిషోర్ పిలుపునిచ్చారు.ఈ సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రెవెన్యూ, గృహ నిర్మాణ & సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరుకానున్నట్లు తెలిపారు.రైతు సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కేవలం తొమ్మిది రోజుల్లో రూ.9,000 కోట్ల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసి రైతు పక్షపాత ప్రభుత్వంగా మరోసారి నిరూపించుకుందని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని బానోతు కిషోర్ విజ్ఞప్తి చేశారు.

# పాలేరు దివ్య క్షేత్రాలలో వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపనలు

- ఈశ్వరమాధారం, హస్నాబాద్ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి పొంగులేటి సతీమణి పొంగులేటి మాధురి







**పాలేరు ఆర్.సీ జూలై09 ప్రజా జ్యోతి** పాలేరు నియోజకవర్గ పరిధిలో గురువారం ఆధ్యాత్మిక సౌరభం వెల్లివిరిసింది. కూసుమంచి, తిరుమలాయపాలెం మండలాల్లో అత్యంత వైభవంగా నిర్వహించిన నూతన ఆలయాల విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవాలలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సతీమణి పొంగులేటి మాధురి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

**›› శాస్త్రోక్తంగా మాధారేశ్వరుని ప్రతిష్ఠ...**

కూసుమంచి మండలం ఈశ్వరమాధారంలో శ్రీ పార్వతీ సమేత ఈశ్వర మాధారేశ్వర స్వామి వారి శివలింగ, ధ్వజస్తంభ, చండీశ్వర ప్రతిష్ఠాపనలు శాస్త్రోక్తంగా సంపన్నమయ్యాయి. వీటితో పాటు నవగ్రహ, నాగేంద్రస్వామి, గ్రామ దేవతల విగ్రహాలను ప్రతిష్ఠించారు. మూడవ రోజు వేడుకల్లో భాగంగా జరిగిన వేదమంత్ర హోమాలు, స్థిర యంత్ర స్థాపన, మహా పూర్ణాహుతి క్రతువుల్లో పాల్గొన్న పొంగులేటి మాధురికి అర్చకులు స్వాగతం పలికి వేదాశీర్వచనం అందించారు.

**›› హస్నాబాద్‌లో సీతారాముల కలశ ప్రతిష్ఠ. బచ్చోడులో దర్శనం...**

తిరుమలాయపాలెం మండలం హస్నాబాద్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ సీతా సమేత శ్రీ రామాంజనేయ స్వామి వారి ఆలయ ధ్వజస్తంభ, శిఖర కలశ ప్రతిష్ఠాపన ముగింపు వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. మంగళవాయిద్యాలు, భక్తుల జయజయధ్వానాల నడుమ స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ పర్యటనలో భాగంగానే బచ్చోడు గ్రామంలోని మహిమాన్విత శ్రీ రామాలయాన్ని కూడా ఆమె సందర్శించి తారకరాముని దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకున్నారు.

**›› నూతన వధూవరులకు ఆశీస్సులు...**

అదేవిధంగా పాలేరు గ్రామంలో జరిగిన వివాహ వేడుకలో పాల్గొని పొంగులేటి మాధురి నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టు వస్త్రాలను కానుకగా బహూకరించారు.

## ఈశ్వరమాధవరంలో ఆధ్యాత్మిక వెల్లువ

- ఆలయ ఉత్సవాల్లో పాల్గొన్న కందాళ దంపతులు
- ఆలయ అభివృద్ధి కొరకు 10 లక్షల భారీ విరాళం అందజేత



**పాలేరు ఆర్.సీ జూలై09 ప్రజా జ్యోతి** పాలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి తమ సతీమణితో కలిసి కూసుమంచి మండలం, ఈశ్వరమాధవరం గ్రామంలో జరిగిన ఆధ్యాత్మిక మహోత్సవంలో పాల్గొన్నారు.ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించిన:శ్రీ రామలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ & ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనగంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠఅంకమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలకు కందాళ దంపతులు హాజరై, స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**›› ఆలయ అభివృద్ధికి భారీ విరాళం...**

ఆధ్యాత్మికతతో పాటు గ్రామాభివృద్ధికి ఎల్లప్పుడూ ముందుండే కందాళ ఉపేందర్ రెడ్డి , ఈ ఆలయ నిర్మాణ పనుల కోసం రూ. 10 లక్షల భారీ విరాళాన్ని అందజేసి తన ఉదారతను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు స్థానిక సర్పంచ్ భారీ ఎత్తున స్వాగతం పలికి పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు మరియు మండల మాజీ ప్రజా ప్రతినిధులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## సింగరేణి మండలంలో విస్తృతంగా పర్యటించిన బానోత్ మనీషా లక్ష్మి మదన్ లాల్

**కారేపల్లి, జూలై 9, ప్రజా జ్యోతి:**సింగరేణి మండలం బీఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకురాలు బానోత్ మనీషా లక్ష్మి మదన్ లాల్ సింగరేణి మండలంలో గురువారం విస్తృతంగా పర్యటిస్తూ పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఇటీవల అనారోగ్యం, ప్రమాదాలు ,కుటుంబ విషాదాలను ఎదుర్కొన్న కుటుంబ సభ్యులను కలిసి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని, ధైర్యంగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా మాదారం గ్రామ ఉపసర్పంచ్ బానోత్ లాలు, పేరుపల్లి గ్రామానికి చెందిన బుడిగ శ్రీను,పాత కమలాపురం మాజీ సర్పంచ్ దివంగత తేజవత్ బాబురావు కుటుంబ సభ్యులను, భూక్యా జీవన్ కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ పర్యటనలో మాజీ జెడ్పీటీసీ వాంకుడోత్ జగన్, డొంకెన రవీందర్, మాజీ దిశ కమిటీ మెంబర్ లకావత్ లక్ష్మణ్ ,జిల్లా మైనార్టీ నాయకులు, ఎస్కే గౌసుద్దీన్, పేరుని వెంకటేశ్వర్లు, యువజన నాయకులు జడల కళ్యాణ్,రామారావు, హరీష్,గంగారబోయిన మురళి, పిల్లలమర్రి వెంకటేష్,మధు, పెద్దబోయిన సురేష్, సంపత్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.



## పాలేరు నుండి 'రైతు ఆశీర్వాద సభ'కు భారీగా తరలిరావాలి

- తుంబూరు దయాకర్ రెడ్డి

**పాలేరు ఆర్.సీ జూలై 09 ప్రజా జ్యోతి** చింతకాని మండలం జగన్నాథపురం వద్ద ఈ నెల 10న శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించనున్న 'రైతు ఆశీర్వాద సభ'ను విజయవంతం చేయాలని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.రాష్ట్ర రైతాంగానికి రూ. 9 వేల కోట్ల 'రైతు భరోసా' నిధులను జమ చేసిన సందర్భంగా నిర్వహిస్తున్న ఈ చారిత్రాత్మక సభకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వాకిటి శ్రీహరి తో పాటు మన పాలేరు నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు పాలేరు పరిధిలోని ఖమ్మం రూరల్, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం, కూసుమంచి మండలాలు, ఏదులాపురం మున్సిపాలిటీ ప్రజాప్రతినిధులు, నాయకులు గ్రామస్థాయిలో సమన్వయం చేసుకొని ప్రజలను, రైతులను భారీ సంఖ్యలో సభా వేదికకు తరలించి సభను జయప్రదం చేయాలని దయాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.